# ప్రహరీ లేక ఇబ్బంది తీర!!

**- తరగతిగది పైకప్పు సైతం పెచ్చులూడుతున్న వైనం**
**- విద్యార్థుల అవస్థలు వర్ణనాతీతం..పట్టించుకొనే అధికారులు లేరా.. అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన**



ప్రహరీగోడలేని ప్రభుత్వ పాఠశాల

**శెట్టూరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ములకలేడు (అంబేద్కర్ నగర్)నందు గల ప్రభుత్వ పాఠశాల(యంపిపియస్)కు ప్రహరీ గోడ కరువైంది.ప్రధాన రహదారి ప్రక్కనే పాఠశాల ఉండటంతో పరిసరాలు ప్రమాదకరంగా మారాయి. చుట్టూ గోడ లేకపోవడంతో విద్యా ర్థులు బయటకు వెళ్తుంటే ఉపా ధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనకు గురి కావాల్సి వస్తుంది.పశుసంచారాన్ని నిరోధించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు నానాఅవస్థలు పడుతున్నారు.అక్కడ పశువులు చేరడంతో విద్యార్థులకు చాలా అసౌకర్యంగా పాఠశాల పరిసరాలు మారుతున్నాయి.విద్యార్థులు భోజనం చేసే సమయంలో దుమ్ము ,ధూళి కమ్ముకొంటుందని విద్యార్థులు తల్లిదండ్రులు వాపోయారు.ఈ విషయం ఇలా ఉండగా తరగతి గదిలో పైకప్పు పెచ్చులూడి విద్యార్థుల తలల పైకి పడే ప్రమాదం పొంచి ఉంది కాబట్టి వెంటనే ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి ప్రహరీ గోడను మంజూరు చేసి పెచ్చులూడుతున్న పైకప్పును మరమ్మత్తులు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.



తరగతిగది పైకప్పు పెచ్చులూడుతున్న దృశ్యం

# 104 ద్వారా ఉచిత వైద్య సేవలు పొందండి



వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

**శెట్టూరు,ఫిబ్రవరి 25 ప్రభాత వార్త**

మండల పరిధిలోని ములకలేడుగ్రామం(అంబేద్కర్ నగర్)లో బుధవారం 104 సంచారవాహ్నన వైద్య సిబ్బందిచే ఉచిత వైద్య సేవలను ఆరోగ్య సిబ్బంది నిర్వహించారు. రోగులకు పలు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.గ్రామంలో ఎవరైనా అనారోగ్య సమస్యలతో భాదపడుతున్నట్లైతే ఆరోగ్యకేంద్రానికి వచ్చి డాక్టర్ ను సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా సుమారుగా30మందిదాగావైద్య పరీక్షలు చేయించుకొని వ్యాధికి సరిపడు మందులను పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలో ఏయన్ యం.వన్నూరమ్మ,యంయల్ హెచ్ పి.కరియమ్మ, డేటాఎంట్రీ ఆపరేటర్.విజయ్ కుమార్ ఆశా వర్కర్లు నాగమ్మ, పద్మక్కలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కన్వీనర్



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

**బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

బ్రహ్మసముద్రం మండల పరిధి లోని సంతెకొండాపురం గ్రామమునందు శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు సంతే కొండాపురం గ్రామానికి చెందిన గొల్ల గోవిందప్ప గోవిందమ్మ దంపతుల ఆహ్వానం మేరకు వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులు చిత్ర వెడ్స్ మధుసూదన్ యాదవ్లను ఆశీర్వద్నించి వారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు అంకె ఓబులేసు, సర్పంచ్ వనిత మల్లికార్జున, మార్కెట్ యార్డ్ మెంబర్ విరుపాక్షి, ఉప సర్పంచ్ మంజు, డీలర్ సీనప్ప, మాజీ డీలర్ రవీంద్ర, ఆయకట్ట చైర్మన్ శ్రీరాములు, డీలర్ చన్నమల్ల, బూత్ కన్వీనర్ నరసింహులు, యూనిట్ ఇంచార్జ్ ఎర్రిస్వామి, నాగరాజు, సుగేపల్లి చన్నమల్ల,తదితరులు హాజరయ్యారు

# అంబేద్కర్, ఫాదర్ ఫెర్రర్ విగ్రహావిష్కరణ



అంబేద్కర్, ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**బెలుగుప్ప, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల పరిధిలోని గంగవరం గ్రామంలో అంబేద్కర్, ఫాదర్ పెర్రర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో పెర్రర్ సర్పంచు రోజాలు ముఖ్య అతిథిగా హాజరైన ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాసి దేశానికి ఒక దిక్సూచిని ఏర్పరచారన్నారు. అదే విధంగా ఫాదర్విన్సెంట్ ఫెర్రర్ ఆర్డిటిని స్థాపించి పేదలకు ఎనలేని సేవలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తిమ్మప్ప, బి.విరంజినేయులు, మారుతీ ప్రసాద్, కాలని వాసులు నారాయణ, హనుమంతరాయుడు, ఓబులేశు, గంగన్న, గోవిందురాజులు, మారెన్నా, రామాంజినేయులు, ప్రదీప్, రాజశేఖర్లు పాల్గొన్నారు.

# దోమలు బాబోయ్ దోమలు

**- పట్టించుకోని పంచాయతీ అధికారులు.**

**కనేకల్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

కనేకల్ మండల పరిధిలోని మాల్యం గ్రామంలో గత మూడు నెలలుగా దోమల బెడదల కారణంగా ప్రజలు అల్లాడిపోతున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు దోమల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దోమల అధిక పెరుగుదల వల్ల మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ తదితర వ్యాధులు ప్రబలుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో చుట్టూ చెడు నీరు తేమ శాతం ఎక్కువగా ఉండడం, నిల్వ నీరు పేరుకుపోవడం వంటి కారణాలతో దోమలు రోజురోజుకు పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ సమస్యపై పలుమార్లు గ్రామపంచాయతీ అధికారులకు తెలియజేసినా సరైన స్పందన లభించలేదని ఆరోపిస్తున్నారు. కనీసం దోమల నివారణ కోసం మందుల పిచికారీ కూడా చేపట్టలేదనిగ్రామస్తులువాపోతున్నారు. దోమల బెడద వల్ల రాత్రివేళలు నిద్రలేక ఇబ్బందులు పడుతున్నామని, పిల్లల ఆరోగ్యం విషయంలో తీవ్ర ఆందోళన నెలకొన్నదని వారు పేర్కొన్నారు.వెంటనే అధికారులు స్పందించి గ్రామంలో దోమల నివారణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఏపీ ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పని సరిగా చేసుకోవాలి : ఏవో జగదీష్



ఏవో జగదీష్

**కనేకల్లు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

రైతుల సంక్షేమం కోసం రబీలో రైతులు సాగు చేసినటువంటి పప్పు సెనగ పంటను ప్రభుత్వం వారు రైతులు నుండి ఏపీ మార్కుఫెడ్ వారి ధ్వార పప్పు సెనగ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు క్వింటల్ ధర 5875కు కొనుగోలు చేయనున్నారు అన్నారు.కావునా శనగ సాగు చేసి ఈ పంట నమోదు ఉన్నటు వంటి రైతులు తమ తమ రైతు సేవా కేంద్రాలలో ఆర్ ఎస్ కె సీఎం ఏ ఐ డి సిబ్బం దిని సంప్రదించి అప్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు, రైతులు అందరు కూడా ఈ అవకాశాన్ని సద్వినియిగించు కోవాలని కోరుకుంటున్నా ము. అదేవిధంగా మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రతి రైతుకు కూడా ఫార్మర్ ఐడి 11 అంకెల రైతు గుర్తింపు సంఖ్యా రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతున్నదని,ప్రభుత్వం నుండి రావలసినటువంటి వివిధ పథకాలు అయిన పంటల భీమా మరియు ఇతర వ్యవసాయ పథకాలు అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ ఆర్థిక సహాయం,ఇతర పథకాలు లబ్ధి పొందడానికి ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడి తప్పనిసరిఅన్నారు. ఈనెల 28 వరకు కూడా రైతు గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియ జరుగుతుందని ఏపీ ఎఫ్ ఆర్ ఎస్ ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రీ ప్రతి రైతు నమోదు చేసుకోవాలని దాని కోసం రైతులు పట్టాదారు పాసు పుస్తకం,ఆధార్ కార్డు మరియు ఆధార్ కు అనుసంధానమైన మొబైల్ నెంబర్ తో మీ సమీప రైతు సేవ కేంద్రాలను సంప్రదించి రైతులు రైతు ఐడి నమోదు చేసుకునేలా రైతులు సహకరించాలని వ్యవసాయ అధికారి జగదీష్ సూచించారు.

# 106 ఎకరాల భూమి సమస్య

**- కనేకల్ రైతులకు తహసిల్దార్ హామీ.**

**కనేకల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



తహశీల్దార్కు వినతిపత్రం అందిస్తున్న గ్రామస్తులు

రచ్చుమరి మజరాఆది గానపల్లి గ్రామం లోని రైతులు ఎల్.పి.ఎం 374 సర్వే నంబర్ 89 లో ఉన్న 106 ఎకరాల భూమి విషయంలో పలు సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ భూమిలో దాదాపు 21 మంది రైతులు కలరు. గత ప్రభుత్వంలో రి సర్వే సమయంలో భూమిని జాయింట్గా నమోదు చేసిన కారణంగా, రైతులు తమ వాటాలను సాధించడంలో అడ్డంకులు ఎదుర్కొంటున్నారు.గ్రామస్థులు పలు సార్లు ప్రజా దర్బార్లో వినతి పత్రాలు సమర్పించినప్పటికీ, సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకోబడలేదు. ఈ నేపథ్యంలో బుధవారం రోజు రైతులు కనేకల్ రెవెన్యూ తహసిల్దార్ బ్రహ్మయ్య ను కలసి వినతి పత్రం సమర్పించారు.తహసిల్దార్ వెంటనే స్పందిస్తూ, వారం రోజులలోపు సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అదే సమయంలో, మండల సర్వేయర్ను పిలిపించి భూమి సమస్యను తక్షణ పరిష్కారం చేయమని సూచించారు.ఈకార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కురుబ తిప్పేస్వామి, రచ్చుమరి సర్పంచ్ పి. రుద్రముని, ఏ. తిమ్మప్ప, ఎం.రాము, శివకుమార్, మాకే ఎల్లప్ప, దుగప్ప గారి తిప్పేస్వామి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.రైతులు తహసిల్దార్ హామీతో సంతోషం వ్యక్తం చేశారు మరియు భూమి సమస్య త్వరగా పరిష్కరించబడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# తీరని లోకానికి ఆశల కిరణం



ప్రమాదంలో మృతి చెందిన బోయ మర్రిస్వామి

**బెళుగుప్ప, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

కష్టపడి చదివిస్తే కొడుకు తమ తలరాత మారుస్తాడని ఆశపడ్డారు ఆ తల్లిదండ్రులు. రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితిలో ఉన్నా, వ్యవసాయ పనులు చేస్తూ రూపాయి రూపాయి కూడబెట్టి కొడుకును బెంగళూరు వంటి మహానగరంలో ఉన్నత చదువులకు పంపారు. కానీ, విధి ఆ తల్లిదండ్రులకు తీరని అన్యాయం చేసింది. సంఘటన వివరాల మేరకు.. బెళుగుప్ప మండలం రావినేపల్లి గ్రామానికి చెందిన వెంకటేశులు, రత్నమ్మ దంపతుల ఏకైక కుమారుడు బోయ మర్రిస్వామి. ఉన్నత విద్యాభ్యాసం కోసం బెంగళూరులో ఉంటున్న మర్రిస్వామి, ఇటీవల పులివెందులలో ఒక శుభకార్యానికి హాజరై తిరిగి బెంగళూరుకు ప్రయాణమయ్యాడు. దురదృష్టవశాత్తూ, బెంగళూరు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదం మర్రిస్వామి ప్రాణాలను బలితీసుకుంది. వెంకటేశులు దంపతులకు మర్రిస్వామి ఒక్కడే కుమారుడు. తమ సర్వస్వంగా భావించిన కొడుకు అర్ధాంతరంగా తనువు చాలించడంతో ఆ తల్లిదండ్రుల వేదన వర్ణనాతీతం. చేతికి అందివచ్చిన కొడుకు కానరాని లోకాలకు వెళ్లిపోవడంతో రావినేపల్లి గ్రామం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది.

# టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులును కలిసి పీఏపీఎస్ ఛైర్మెన్ ప్యారం కేశవానంద

**ఉరవకొండ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



పయ్యావుల శ్రీనివాసులును సన్మానిస్తున్న ప్యారం కేశవానంద

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులును బుధవారం ఉరవకొండ పీఏసీఎస్ ఛైర్మెన్ ప్యారం కేశవానంద కలిసారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని రామ్నగర్లోగల ఆయన స్వగృహంలో పయ్యావుల శ్రీనివాసులును మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్యారం కేశవానంద మాట్లాడుతూ ఉరవకొండ ప్రాంత రైతులకు సేవ చేసుకునే అవకాశం కల్పించిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులుకు రుణపడి ఉంటానన్నారు. అందరి సహకారంతో రైతులకు సేవ చేసి నాయకులు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు.

# నేడు ఉరవకొండలో జిల్లాస్థాయి ఖోఖో లీగ్ పోటీలు

**ఉరవకొండ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలోని జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల 26వ తేదీన గురువారం (నేడు) అండర్-16 బాలబాలికల జిల్లాస్థాయి ఖోఖో లీగ్ పోటీలు జరుగుతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాదర్బాషా, పీడీలు మారుతిప్రసాద్, పుల్లా రాఘవేంద్ర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. లీగ్ పోటీలు నాకౌట్ పద్ధతిలో జరుగుతాయని ఇందులో పాల్గొనదలచిన క్రీడాకారులు 26న మధ్యాన్నం 3 గంటలకు పాఠశాల మైదానంలో రిపోర్టు చేసుకోవాలన్నారు. పోటీల్లో విజేతలైన క్రీడాకారులకు ఎస్.కె.రిక్రియేషన్ క్లబ్ బహుమతులను, లయన్స్ క్లబ్ పోటీల నిర్వహణకు ఫ్లడ్లైట్లు అందిస్తున్నారన్నారని వివరించారు.

# రేపు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

**-ఈఆర్వో, కేఆర్ఆర్సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ టి.పద్మావతి**

**ఉరవకొండ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

149-ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గ ఓటరు జాబితాలో చేర్పులు, మార్పులు, సవరణలపై ఈనెల 27వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఉరవకొండ మండల తహశీల్దార్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఈఆర్వో, కేఆర్ఆర్సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ టి.పద్మావతి తెలిపారు. బుధవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. సమావేశానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పక హాజరు కావాలని కోరారు.

# సాగునీటి జలాల కోసం పార్టీలకతీతంగా పోరాడాలి

**- మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి**



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వైవిఆర్

**గుంతకల్లు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

సాగు, తాగునీటి కోసం పార్టీలకతీతంగా పోరాడాలని మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. రాగులపాడు లిఫ్ట్ ఇరిగేషన్ చెరువులకు నీళ్ల నింపి రైతులను ఆదుకోవాలని కోరారు. పిల్ల కాలువల ఏర్పాటుకు నిధులు కేటాయించాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు చేపట్టిన సామూహిక దీక్షలను బుధవారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఆ పార్టీ మండల కార్యదర్శి రాము రాయల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి వైవిఆర్ మాట్లాడుతూ 2017లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పామిడి పర్యటనలో భాగంగా హంద్రీనీవా ద్వారా చెరువులకు నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చి కేవలం టెక్నికల్ శాంక్షన్ మాత్రమే చేశారని గుర్తు చేశారు. వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన తరువాత నిధులు మంజూరు చేసి, టెండర్లు కూడా వేయించామన్నారు. అయితే భూ సేకరణలో జాప్యం కారణంగా పనులు చేయలేకపోయమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి కాలువల ఏర్పాటుకు వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎవరు ఫైల్లు సంకలో పెట్టుకొని తిరగాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవ చూపాలన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ మాట్లాడుతూ కాలువల ఏర్పాటుకు నిధుల కేటాయించి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. నియోజకవర్గంలోని 12 చెరువులకు నీరు అందిస్తామన్న ఎమ్మెల్యే మాట నిలబెట్టుకోవాలన్నారు. రైతులను నిర్లక్ష్యం చేస్తే మరో ఉద్యమం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. 6వ రోజు దీక్షలో నల్లదాసరపల్లి, ఎన్.తిమ్మాపురం గ్రామాల రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కాకర్ల నాగేశ్వరరావు, పాటిల్ యుగంధర్రెడ్డి, సిపిఐ నాయకులు గోవిందు, వీరభద్రస్వామి, సాకే గోపీనాథ్, గౌస్, దేవేంద్ర, వైఎస్ఆర్సిపి నాయకులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్వీఆర్ మోహన్, కౌన్సిలర్లు లింగన్న, రంగనాయకులు, సోమిరెడ్డి, గోవిందనాయక్, తిక్కస్వామి, నవీన్, జయరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు పనిముట్లు పంపిణీ



కార్మికులకు పనిముట్లు పంపిణీ చేస్తున్న కమిషనర్ లక్ష్మీదేవి

**గుంతకల్లు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

పట్టణంలోని 1వ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం మున్సిపల్ కమిషనర్ ఎం.లక్ష్మీదేవి పనిముట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికులు పట్టణ పరిశుభ్రత కోసం బాధ్యతగా పనిచేయాలని కోరారు. అనంతరం 21వ వార్డు మండి బజారులో జరుగుతున్న డిసిల్టేషన్ పనులను పర్యవేక్షించారు. అలాగే పట్టణ శివారులోని దోనిముక్కల టిడ్కో ఇళ్ల వద్ద జరుగుతున్న పబ్లిక్ హెల్త్ పైప్లైన్ పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాసులు, టీపీబీవో ఇన్చార్జ్ దేవేంద్ర పాల్గొన్నారు.

# అగ్నిమాపకదళ కేంద్రం ఏర్పాటుకు స్థల పరిశీలన



ఎంపిడిఓ కార్యాలయం ప్రాంగణాన్ని జెసి పరిశీలిస్తున్న దృశ్యం

**గుత్తి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

పట్టణంలో దాదాపు రెండు దశాబ్దాలుగా కేవలం ప్రతిపాదనలకే పరిమితమైన అగ్నిమాపకదళ కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం చొరవ చూపింది. బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ ఎంపిడిఓ కార్యాలయం ప్రాంగణంలో ఖాళీగా ఉన్న 50 సెంట్ల స్థలాన్ని పరిశీలించారు. గతంలో మార్కెట్ యార్డ్ ఎదురుగా స్థలం కేటాయించగా, అది కాస్త ఇండస్ట్రియల్ ఏరియాకు సంబంధించిందిగా నిర్ధారణ అయింది. దీంతో నూతనంగా స్థల సేకరణ కోసం ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం లచ్చానుపల్లి రోడ్డులో సర్వే నెంబర్ 642లో 11.82 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఎంఐజి లేఅవుట్ను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అవుడా జిల్లా అధికారి రామకృష్ణారెడ్డి, తాహశీల్దార్ పుణ్యవతి, మున్సిపల్ కమిషనర్ జబ్బార్మియా, జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాసరెడ్డి, గుంతకల్లు సహాయక అధికారి అశ్వర్థ, సర్వేయర్ మారెప్ప, విఆర్ఓ సురేంద్ర పాల్గొన్నారు.

# టౌన్బ్యాంకు పట్ల దుష్ప్రచారం తగదు

**- బ్యాంకు చైర్మన్ అబ్దుల్జిలాన్**



బ్యాంకు చైర్మన్ మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

నష్టాల బారి నుండి అభివృద్ధి బాటలో పయనిస్తున్న కోఆపరేటివ్ టౌన్బ్యాంక్ పట్ల శ్రీనివాసులు అనే వ్యక్తి స్వార్థపూరితంగా దుష్ప్రచారం చేస్తున్నారని బ్యాంక్ చైర్మన్ అబ్దుల్జిలాన్ విమర్శించారు. బ్యాంకు కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీనివాసులు బ్యాంకు ద్వారా రుణం రెండు దఫాలుగా పొందారని వివరించారు. ఆయన తన రుణమును చెల్లించలేకపోవటంతో నోటీసులు ఇచ్చి సబ్ రిజిస్ట్రార్ నివేదిక మేరకు, ఆర్బిఐ నిబంధన మేరకు బహిరంగ వేలం నిర్వహించామని తెలిపారు. సదరు గృహమును కొన్న అతని సోదరుడు తప్పుడు కొలతలతో ఆ ఆస్తిని రిజిస్టర్ చేయించుకున్నాడని తద్వారా ఆస్తి విలువ పెరిగిందని చెప్పారు. ఈ వ్యవహారంలో బ్యాంకుకు ఎలాంటి సంబంధం లేదన్నారు. తాము నిబంధనల మేరకే వ్యవహరించామని స్పష్టం చేశారు. అనంతరం సున్నితమైన బ్యాంకింగ్ వ్యవస్థను దెబ్బ తీసే విధంగా వ్యవహరిస్తున్న శ్రీనివాసులుపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఐ సురేష్బాబుకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిఈఓ షరీఫ్, అడ్వైజర్ న్యాయవాది మహేష్, డైరెక్టర్లు జక్కా వీరన్న, కృష్ణ, నాగరాజు, వెంకటేష్, మాబు, రంగప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కొనసాగుతున్న లక్ష్మి వెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు

**-నేడు తెల్లవారుజామున కొనసాగనున్న విగ్రహ ప్రతిష్టాపన, కళ్యాణోత్సవం**



ప్రతిష్టించనున్న లక్ష్మి వెంకటేశ్వరస్వామి విగ్రహంతో ఆలయ కమిటీ బాధ్యులు

**ఉరవకొండ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలో పంచముఖ ఆంజినేయస్వామి ఆలయంవద్ద నూతనంగా నిర్మించిన ఆలయంలో లక్ష్మి వెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈనెల 24వ తేదీ నుండి ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం పాల్గుణ నవమి బుధవారం ఉదయం ఓ.కె.పద్మనాభ శాస్త్రి, ఆలయ ప్రధాన అర్చకులు కరణం సాయిక్రిష్ణ ఆధ్వర్యంలో మంత్ర జపములు, లక్ష్మి వెంకటేశ్వరస్వామి పారాయణం, విష్ణు సహస్ర, లలిత సహస్ర పారాయణాలు, గాయత్రీదేవి సహస్రనామ జపము, లక్ష్మి వెంకటేశ్వరస్వామి హోమం, పవమాన హోమం నిర్వహించారు. సాయంత్రం మహాగణపతి, నవగ్రహ వాస్తుహోమాలు, గాయత్రీదేవి హోమం, మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం దశమి సూర్యోదయ పూర్వం మకరలగ్నంలో లక్ష్మి వెంకటేశ్వరస్వామి విగ్రహ, ప్రాణ ప్రతిష్ట, కళ్యాణోత్సవాలు కొనసాగనున్నాయి.

# అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక భరోసా సీఎంఆర్ఎఫ్ సాయం

**-చెక్కులు పంపిణీలో టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు**



చెక్కులు అందుకున్న లబ్దిదారులతో టీడీపీ నేత పయ్యావుల శ్రీనివాసులు

**ఉరవకొండ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం ఆర్థిక భరోసా కల్పిస్తోందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు అన్నారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని తన స్వగృహంలో బుధవారం ఆయన ఉరవకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన 70 మంది లబ్దిదారులకు 44,74,717 రూపాయలు సీఎంఆర్ఎఫ్ సాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పయ్యావుల శ్రీనివాసులు మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి, కష్టాల్లో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందించడాని న్న కూటమి ప్రభుత్వం బాధ్యతగా తీసుకొందన్నారు. నియోజకవర్గంలో ఒకవైపు సంక్షేమం, మరొకవైపు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. బెలుగుప్ప మండలంలో 10 మంది, ఉరవకొండ పట్టణానికి చెందిన 10 మంది, ఉరవకొండ రూరల్ మండలానికి చెందిన 18 మంది, వజ్రకరూరు మండలానికి చెందిన 11 మంది, కూడేరు మండలానికి చెందిన 13 మంది, విడపనకల్లు మండలానికి చెందిన 8 మంది లబ్దిదారులు సీఎంఆర్ఎఫ్ చెక్కులందుకున్న వారిలో ఉన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంభనకు ప్రభుత్వం కృషి



స్త్రీ శక్తి భవన్ లో సమావేశం నిర్వహిస్తున్న ఏపీఎం శారద

**వజ్రకరూరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

మహిళల ఆర్థిక స్థలం మనకు ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని ఎపీఎమ్ శారద తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవన్ లో చంద్రోదయ మండల సమాఖ్య ఈ సీ 2 సమావేశాన్ని నిర్వహించారు. మహిళా సంఘం లీడర్లకు స్త్రీ నిధి, ఉన్నతి, సిఐఎఫ్, హెచ్ డి నా గురించి వివరించారు.రైతు ఉత్పత్తి దారుల రికవరీ, రుణాల మంజూరుమంజూరు తో పాటు, ప్రాజెక్టు కు సంబంధించిన అన్నీ రకాల పథకాలు గురించి వివరించారు. ఈ సమావేశంలో మండల సమాఖ్య అద్యక్ష రాలు అనిత, సీసీల, వెంకటేష్, ఏసోబు, ఎఫ్ పి ఓ సీసీ. బద్రి వివో ప్రతినిధులు

# తీరిన తాగునీటి సమస్య

**వజ్రకరూర్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



పైప్ లైన్ ఏర్పాటు చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

మండలంలోని గడే హోతూరు గ్రామంలో గత కొద్ది నెలలుగా నెల కొన్న తాగునీటి ఎద్దడి పయ్యావుల సోదరుల సహకారంతో తీరి పోయింది. గ్రామంలో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మీసాల వన్నూరు స్వామి, నాగరాజు, పూజారి భీమ లింగప్ప, వన్నూరు స్వామి నాగేంద్ర, లు ఆర్థిక శాఖ మంత్రి పర్యావల కేశవు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన ఆర్ డబ్ల్యూఎస్ ఏఈఈ మంజునాథ్, సత్య సాయి మంచినీటి పథకం అధికారులతో మాట్లాడి వెంటనే తాగునీటిని అందించాలని ఆదేశించారు. వివిధ కాలనీలలో సోమవారం 5 ప్రత్యేకంగా పైపులైను ఏర్పాటు చేసి నీటిని అందించారు. గ్రామస్తులు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కామ్రేడ్ ఆర్.నల్లకన్ను మృతి పార్టీకి తీరనిలోటు

**ఉరవకొండ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



కామ్రేడ్ ఆర్.నల్లకన్ను (ఫైల్ఫోటో)

భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు కామ్రేడ్ ఆర్.నల్లకన్ను మరణం పార్టీకు తీరని లోటని సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి.కేశవరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఐదుకల్లు సదాశివన్ భవనంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఆర్.నల్లకన్ను చెన్నైలోని రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం కన్నుమూశారన్నారు. 1925లో జన్మించిన కామ్రేడ్ ఆర్.నల్లకన్ను భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటీష్ సైన్యానికి ముచ్చెమటలు పట్టించారని ఆ తరువాత కారల్ మార్క్స్, లెనిన్ స్ఫూర్తితో కమ్యూనిస్టు పార్టీలో చేరి వర్గ, కుల, వర్ణ వివక్షతకు వ్యతిరేకంగా ప్రజా సమస్యల పరిష్కారానికి ఎన్నో పోరాటాలు నిర్వహించారన్నారు. కామ్రేడ్ ఆర్.నల్లకన్ను తమిళనాడు రాష్ట్ర ప్రజల గుండెల్లో గాంధీగా పొరొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కార్యదర్శి ఎం.బి.చెన్నరాయుడు, సహాయ కార్యదర్శి డి.సుల్తాన్, వ జ్రకరూరు మండల కార్యదర్శి డి.హుసేన్బాషా తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా బసవేశ్వర ఉత్సవం

-చంద్రమౌళీశ్వరునికి కొనసాగిన ప్రత్యేక పూజలు -సాంప్రదాయ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు



చంద్రమౌళీశ్వరస్వామివారి ఉత్సవ విగ్రహాలను తీసుకువస్తున్న దృశ్యం



ఉత్సవం ముందు సాంప్రదాయ పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

గవిమఠం స్థిత చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం పాల్గుణ శుద్ధ నవమి బుధవారం రాత్రి ప్రాధాన్యతగల బసవేశ్వర ఉత్సవం అత్యంత వైభవంగా కన్నుల పండువగా జరిగింది. ఉదయం మహా గణారాధన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరుగగా మఠం పీఠాధిపతుల సమాధులకు పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ప్రాధాన్యత గల బసవేశ్వర ఉత్సవాన్ని తిలకించడానికి వందలాది మంది భక్తులు తరలివచ్చారు. సంప్రదాయం ప్రకారం చంద్రమౌళీశ్వరస్వామి ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా అలంకరించి బసవేశ్వర వాహనంలో ప్రతిష్ఠించి ఉత్సవాన్ని నిర్వహించారు. సంప్రదాయ పూజలు, బలిహరణ కార్యక్రమాల అనంతరం గజలక్ష్మి ముందు నడుస్తుండగా ఉత్సవం కొనసాగింది. ఉత్సవం పీఠాధిపతులు జగద్గురు చెన్నబసవరాజేంద్ర మహాస్వామి ఆధ్వర్యంలో ఉత్తరాధికారి కరిబసవరాజేంద్ర మహాస్వామి, ఆదోని చౌకీ మఠం కళ్యాణిస్వామి, సహాయ కమీషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్ నేతృత్వంలో జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ మఠాధీశులు, ఏజెంటు పి.రాజన్నగౌడ్, అమ్మ తొలిదైవం వ్యవస్థాపకులు పాటిల్ రాజశేఖర్, వీరశైవ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాటిల్ నాగన్నగౌడ్, పి.నిరంజన్‌గౌడ్, పాల్తూరు శంకర్, చంద్రమౌళి, తిప్పేస్వామి, బసవరాజు, సుధాకర్‌రెడ్డి, విజయ్, రాంమోహన్, డిష్ మల్లికార్జున, లోకేష్, అజిత్, నాగరాజు, సాయి, మఠం సిబ్బంది నారాయణస్వామి, గోపీనాథ్, మధు, వెంకటేష్, కరిబసి, రఘు భక్తులు తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాన్ని తిలకించడానికి భక్తులు పెద్దఎత్తున తరలిరాగా గవిమఠం ఆవరణం కిక్కిరిసింది.

## సంగనకల్లు మ్యూజియం అభివృద్ధికి ఎన్ఎండీసీ సహకారం: శుభాషీస్ చటర్జీ.



మాట్లాడుతున్న ఎం ఎం డి సి మేనేజర్ సుభాషిస్ చటర్జీ.

బళ్లారి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

నగర సాంస్కృతిక సముచ్ఛయంలో ఉన్న సంగనకల్లు మ్యూజియం అభివృద్ధికి అవసరమైన సహకారం అందించనున్నట్లు ఎన్ఎండీసీ జనరల్ మేనేజర్ శుభాషీస్ చటర్జీ (సీఎస్ఆర్) తెలిపారు. మ్యూజియంని సందర్శించిన ఆయన, మానవ వికాసం మరియు అభివృద్ధి చరిత్రను ప్రతిబింబించే ఈ ప్రత్యేక వాస్తు సంగ్రహాలయాన్ని స్థాపించిన ప్రొఫెసర్ రవి కొరిశెట్టర్ కృషిని ప్రశంసించారు. ఈ మ్యూజియం విద్యా మరియు పరిశోధన రంగాల్లో కీలక పాత్ర పోషిస్తోందని అభిప్రాయపడ్డారు.ఇప్పటికే ఎన్ఎండీసీ తరఫున రూ.20 లక్షల ఆర్థిక సహాయం అందించబడిందని, భవిష్యత్తులో కూడా మ్యూజియం అభివృద్ధికి అవసరమైన అన్ని విధాల సహకారం కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మ్యూజియం సభ్యుడు ఎం. అహిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రసాదం పంపిణీ దాతలకు సన్మానం



అన్నప్రసాదం పంపిణీ దాతలను సన్మానించిన దృశ్యం

లేపాక్షి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మహాశివరాత్రి సందర్భంగా శివపార్వతుల బ్రహ్మరథోత్సవానికి వేలాదిగా తరలివచ్చిన భక్తులు, యాత్రికులు, పర్యాటకులకు గొప్ప మనస్తత్వంతో పెద్దమనసు చాటుకుంటూ అన్నప్రసాదం, మజ్జిగ, మంచినీళ్లు తదితర వసతుల్ని ఏర్పాటు చేసిన వారికి ఆలయ చైర్మన్ కరణం రామానందన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయంలోని ఆశీర్వాద మండపంలో ఒక్కొక్కరిని ప్రత్యేకంగా సన్మానించి దుర్గా వీరభద్రస్వాముల తీర్థ ప్రసాదాలను అందజేసి ఉత్సవాల జ్ఞాపికగా మెమొంటోలను అందజేశారు. అనంతరం లేపాక్షి వినాయక సేవా సమితి సంఘం వారు ఆలయ చైర్మన్ రామానందన్, ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఏటా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆశీస్సులతో మరింత ఉన్నతంగా ఉత్సవాలను నిర్వహించే విధంగా ఏర్పాటు చేసుకుంటామని చైర్మన్ తెలిపారు. శివరాత్రికి నిర్వహించే ప్రతి బ్రహ్మరథోత్సవానికి వచ్చే భక్తులకు తమ వంతు సహాయ సహకారాలుగా అందిస్తూ పెద్దఎత్తున అన్నప్రసాదం పంపిణీ చేసే విధంగా చూస్తామని దాతలు పేర్కొన్నారు.

## దేశభక్తి, సేవాభావాన్ని పెంపొందించే మహత్తర వేదిక ఎన్‌సీసీ

-ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ

-కళాశాలలో ఎన్‌సీసీ 'బి' సర్టిఫికేట్ డ్రిల్ ప్రాక్టీస్ సెక్షన్ కార్యక్రమం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ

ఉరవకొండ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

దేశభక్తి, సేవాభావాన్ని పెంపొందించే మహత్తర వేదిక ఎన్‌సీసీ అని కళాశాల ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఎన్‌సీసీ 'బి' సర్టిఫికేట్ డ్రిల్ ప్రాక్టీస్ సెక్షన్ కార్యక్రమం జరుగగా ఉరవకొండ, గుంతకల్లు, రాయదుర్గం ప్రాంతాల్లోని ఐదు కళాశాలల ఎన్‌సీసీ కేడెట్లు, జిల్లాస్థాయి ఎన్‌సీసీ బెటాలియన్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ మాట్లాడుతూ ఎన్‌సీసీ అనేది కేవలం ఒక సంస్థ మాత్రమే కాకుండా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, దేశభక్తిని, సేవాభావాన్ని పెంపొందించే మహత్తర వేదికన్నారు. డ్రిల్ అనేది ఎన్‌సీసీ శిక్షణలో కీలక భాగమని కేడెట్ల సిద్ధతను అంచనా వేసేందుకు దోహదపడుతుందన్నారు. ఎన్‌సీసీ కేడెట్లు ధైర్యంగా, క్రమశిక్షణతో, ఆత్మవిశ్వాసంతో పాల్గొని మంచి ప్రతిభ కనబర్చాలని, భవిష్యత్తులో మంచి పౌరులుగా దేశానికి సేవ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన కార్యక్రమం నిర్వాహకులైన ఎన్‌సీసీ అధికారి, పీడీ బి.ప్రశాంత్‌కుమార్‌ను అభినందించి శిక్షణకు సహకరించిన బెటాలియన్ అధికారులు, కేడెట్స్‌తోపాటు వచ్చిన ఏఎన్‌వో, సీటీవోలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి.ఎన్.మస్తానప్ప, అధ్యాపకులు రాజేష్, సుధాకర్, వెంకటరాముడు, రాజశేఖర్, పరమేష్, వెంకటేశులు, ఆంజనేయులు, అనీల్ తదితరులు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శం

- సామాజిక ఉద్యమ ప్రధాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు సతీమణి ఉమాదేవి.

మడకశిర టౌన్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శం అని ఎమ్మెల్యే రాజు సతీమణి ఉమాదేవి పేర్కొన్నారు.కడుబిదరికంలో జన్మించిన డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ తనమేధా సంపత్తుతో అహర్నిశలు భారతదేశంలోని అణగారిన వర్గాల అభివృద్ధి కోసం అంటరానితనం నిర్మూలన కోసం వారి హక్కుల కోసం తన జీవితాంతం పోరాడిన ఉద్యమ ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారు.ప్రపంచ దేశంలోనే ఆ మహానుభావునికి సాటి ఎవరూ లేరని శ్రీ సత్య సాయి జిల్లా టిడిపి అధ్యక్షులు.మడకశిర శాసనసభ్యులు. ఎం.ఎస్. రాజు సతీమణి ఉమాదేవి పేర్కొన్నారు. మండల పరిధిలోని బుల్లసముద్రం గ్రామంలో బుధవారం భారత రాజ్యాంగ నిర్మాత. భారతరత్న. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగాపాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు సతీమణి ఉమాదేవి మాట్లాడుతూ: భారతదేశంలో దేశ స్వాతంత్రానికి మునుపు అంటరానితనం కులవివక్షత అధికంగా ఉండేదని దీనిని గమనించిన మహానుభావుడు అంబేద్కర్ కేవలం చదువు విజ్ఞానంతోనే ఈ దురాచారులను దూరం చేయవచ్చని గ్రహించి భారతదేశంతో పాటు లండన్ కొలంబియా తదితర దేశాల్లో ప్రపంచ దేశంలోనే ఉన్నతమైనటువంటి విద్యను అభ్యసించి ప్రపంచ మేధావిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారని ఆమె తెలిపారు. అనంతరం భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిన అనంతరం భారతదేశ రాజ్యాంగ రూపకల్పనకు తన మేధా సంపత్తిని తన విజ్ఞానాన్ని అంతటిని ఉపయోగించి ప్రపంచ దేశాల్లోని అత్యున్నతమైన భారత రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచారని ఆమె కొనియాడారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన అనంతరం భారతదేశంలో మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పనిచేయాలని అనంతరం 1990 లో భారత ప్రభుత్వం డాక్టర్ అంబేద్కర్ కి భారతరత్న పురస్కారంతో సత్కరించడం జరిగిందని ఆమె తెలిపారు.టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ: భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిన అనంతరం దేశంలో ఎంతోమంది మేధావులు ఉన్నా కూడా భారతదేశ రాజ్యాంగాన్ని నిర్మించే బాధ్యతను ప్రపంచ మేధావి మేధా సంపత్తులు కలిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి భారతదేశం యావత్తు అప్పగించడం జరిగిందని. దీంతో ప్రపంచ దేశాలు కీర్తించదిగినటువంటి మహోన్నతమైన రాజ్యాంగాన్ని నిర్మించి ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయుడిగా నిలిచారని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన జీవితాంత కాలం సమాజంలోని అంటారనితనం .కుల వివక్షత. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అవసరమైన సంస్కరణలు .చట్టాలను .భారత రాజ్యాంగంలో రచించి వారి అభ్యున్నతికి బీజం వేశారని ఆయన తెలిపారు. అటువంటి మహానుభావుడు విగ్రహాన్ని బుళసముద్రం గ్రామంలో ఏర్పాటు చేయడం నిజంగా బుల్లసముద్రం గ్రామస్తుల అదృష్టమని తాము ఇటువంటి బృహత్తరమైన కార్యక్రమంలో పాలుపంచుకోవడం నిజంగా తమ అదృష్టంగా భావిస్తున్నామని ఆయన సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచటిఒక్కలిగ చైర్మన్ లక్ష్మీనారాయణ. టిడిపి జిల్లా లీగల్.సెల్ కార్యదర్శి రాధాకృష్ణ పట్టణ కన్వీనర్ నాగరాజు. మండల కల్లుమరి నాగరాజు మాజీ సర్పంచ్ చంద్రప్ప. క్లస్టర్ ఇంచార్జిలు రంగే గౌడ్. మాజీ సర్పంచ్ జయపాల్. నాగేష్. హనుమంత రాయప్ప. తదితరులు పాల్గొన్నారు

## వినాయకున్ని దొంగలించిన ఆ ఆరుగురు ఎవరు..?

- 700 ఏళ్లనాటి పురాతన విగ్రహాన్ని దొంగిలించి అమ్ముకున్నారని వదంతులు

- దొంగిలించిన రోజు 12 నుంచి 3 గంటల మధ్య 287 ఫోన్ కాల్స్ డేటా తీయండి

అగళి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మండలకేంద్రమైన అగళి అతి పురాతన శంకరేశ్వరస్వామి ఆలయం పక్కలో ఉన్న పురాతన వినాయక విగ్రహాన్ని నాలుగు నెలల క్రితం గుప్త నిధుల తవ్వకం దారులు గుట్టు చప్పుడు కాకుండా గణపయ్య విగ్రహాన్ని ఎత్తుకెళ్లారు. ఆ విగ్రహం ప్రత్యేక రాయితో తయారు చేశారని, దాన్ని ఇతర దేశాల్లో మ్యూజియంలకు వాడుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, అమెరికా వంటి దేశాల మ్యూజియంలలో భారతదేశానికి చెందిన పురాతన విగ్రహాలను అందులో ఉంచారు. ఇక్కడి గుప్త నిధుల తవ్వకం దారులు, విగ్రహ దొంగలు, ఇలాంటి పురాతన విగ్రహాలను దొంగిలించి గుట్టు చప్పుడు కాకుండా ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని, ప్రనజలు చర్చించుకుంటున్నారు. 700 ఏళ్లనాటి ఈ గణపతి విగ్రహం విలువ దాదాపు 40 నుంచి 60 కోట్ల వరకు ఉంటుందని అంచనా. మండలంలో గుప్త నిధుల తవ్వకాలు చేసే ముఠా కూడా ఉంది. ఆ ముఠా సహకారంతో ఇతర ప్రాంతలలోని విగ్రహాలు దొంగిలించే వారితో చేతులు కలిపి ఈ విగ్రహాన్ని ఎత్తుకెళ్లారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఆ విగ్రహాన్ని దోచుకెళ్లిన రోజు రాత్రి 12 గంటల నుంచి తెల్లవారు జామున 4 గంటల లోపు దాదాపు 287 ఫోన్ కాల్స్ ఉన్నాయి. సదరు ఫోన్ డేటాను సమకూర్చుకుని విచారణచేపట్టాలని, అదే విధంగా గతంలో మండలంలో గుప్త నిధుల తవ్వకం ముఠాతోపాటు ఇతర ప్రాంతాల ముఠాల వారితో ఉన్న సంబంధాలపై కూడా లోతుగాపోలీసులు, ఇంటలిజెన్స్ పోలీసులు విచారణ చేసి ఈ పురాతన గణపయ్యను దొంగిలించిన వారినిపట్టుకుని శిక్షించడంతోపాటు ఆ గణపయ్యను రికవరీ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి జన్మదిన వేడుకలు

-శుభాకాంక్షలు తెలిపిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు



మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డికు పూలమాలలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఉరవకొండ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రం అనంతపురంలో బుధవారం ఘనంగా జరిగాయి. నియోజకవర్గంలోని ఐదు మండలాలతోపాటు జిల్లాలోని వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు ఆయన స్వగృహానికి వెళ్లి పూల బొకే అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు తెచ్చిన కేక్‌లను కట్ చేసిన వై.విశ్వేశ్వరరెడ్డి అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పుట్టినరోజు వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సతీమణి వై.భువనేశ్వరి, తనయుడు వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాయలసీమ జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి పాల్గొన్నారు.

## మట్కాకింగ్ అశ్వర్థ్ ఇంటిపై పోలీసులు దాడి



మట్కా అశ్వర్థ్‌ను పోలీస్ స్టేషన్‌కి తీసుకెళుతున్న దృశ్యం

పావగడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ మహిళా కౌన్సిలర్ భర్త మట్కాకింగ్ అశ్వర్థ్ ఇంటి పై పావగడ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె సురేష్ నేతృత్వంలో దాడి చేసి అశ్వర్థను, కోడలు శిల్పాను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.3600నగదును, మట్కా పట్టీలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు మట్కా కింగ్ అశ్వర్థ్‌ను పట్టణ మెయిన్ రోడ్ లో నడిపించుకుంటూ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీనితో మట్కా బీటర్లలో భయాందోళన నెలకొంటుందన్న అభిప్రాయాన్ని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇంతకు మునుపు కూడా మట్కా అశ్వర్థ్ ను పట్టణ పురవీధుల్లో కొట్టుకుంటూ వెళ్ళారని అయినప్పటికీ మట్కా నిలవలేదని ఇప్పుడైనా మట్కా నిలుస్తుందా అన్న అభిప్రాయాన్ని పలువురు వ్యక్తపరుస్తున్నారు అశ్వర్థ్ నితో పాటు ఇంకా కొందరు సొంతంగా కంపెనీలు నడుపుతున్నారని వారిని కూడా గుర్తించి అరెస్టు చేస్తే మట్కా కొంతవరకైనా నిలిచిపోతుందని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ కే సురేష్ మట్కా బీటర్లలో భయాన్ని సృష్టించినట్లు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తపరుస్తున్నారు.

## 6వ తరగతి ప్రవేశం కోసం దరఖాస్తు ఆహ్వానం

అమరాపురం ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

అమరాపురం ఆదర్శపాఠశాలలో 202627 విద్యా సంవత్సరానికి గానూ 6వ తరగతిలో ప్రవేశం కోసం మార్చి 31లోపు దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె .ప్రియాంక,వైస్ ప్రిన్సిపాల్ హనుమన్న లుతెలిపారు. అదేవిధంగా ఏప్రిల్ 12వ తేదీన ప్రవేశ పరీక్షను అమరాపురం ఆదర్శ పాఠశాల యందు ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రవేశ పరీక్ష 5వ తరగతి స్థాయిలో తెలుగు/ఇంగ్లీష్ మీడియంలో ఉంటుందన్నారు. ఏప్రిల్ 27న మెరిట్ జాబితా విడుదల, ఏప్రిల్ 30వ తేదీన విద్యార్థుల సర్టిఫికెట్లను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2025 26 విద్యా సంవత్సరంలో ఐదవ తరగతి చదువుతూ ప్రమోషన్ పొందిన విద్యార్థులు అర్హులని, ఓసి ,బీసీలకు 200 రూపాయలు, ఎస్సీ, ఎస్టీలకు 125 రూపాయలు పరీక్ష రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈనెల 23 నుండి 31వ తేదీ వరకు నెట్ బ్యాంకింగ్ ద్వారా గాని క్రెడిట్ డెబిట్ కార్డు ద్వారా గాని పరీక్షలు చెల్లించవచ్చని, వారికి కేటాయించిన జర్నల్ నెంబర్ ఆధారంగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. ఈ అవకాశాన్ని ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. పూర్తి వివరాల కోసం అదర్శ పాఠశాల కార్యాలయ పనివేళల్లో సంప్రదించాలని కోరారు.

## ఉరివేసుకుని వివాహిత ఆత్మహత్య

రామగిరి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మండలంలోని పేరూరు గ్రామం కురుకుంట కాలనీలో బుధవారం మధ్యాహ్నం ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. కాలనీకి చెందిన గీత(22) మనస్పర్థలతో ఉరివేసుకున్నట్లు తెలిపారు. భర్త బొమ్మశంకర్‌ను ప్రేమించి రెండున్నర సంవత్సరం క్రితం పెళ్లి చేసుకుని కాలనీలో ఉంటోంది. కూలీ పనులు చేసుకుంటూ ఇద్దరు జీవనం సాగిస్తున్నారు. ప్రతి నెలా బాడుగ ఎలా కడతారని గీత మామ ఇంటి సమీపంలో వారి స్థలం ఉండటంతో ఆ స్థలాన్ని శుభ్రం చేయించి రేకుల షెడ్ వేయిస్తానని కుమారుడితో చెప్పారు. బుధవారం ఆ స్థలాన్ని కూడా శుభ్రం చేయించారు. ఈ విషయం బొమ్మశంకర్ తన భార్య గీతకు తెలపడంతో అలాంటి ఇంటిలో తానుండనని గీత భర్తతో చెప్పి ఇంటిలోకి వెళ్లి తలుపులు వేసుకుంది. ఎంత పిలిచినా తలుపు తెరవకపోవడంతో భర్త శంకర్ తలుపులు పగలకొట్టారు. అప్పటికే ఆమె ఉరికి వేలాడుతోంది. పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనాస్థలానికి వెళ్లి పరిశీలించి ఆత్మహత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## జోరుగా సాగుతున్న పేకాట

రామగిరి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మండలంలో కర్ణాటక సరిహద్దు గ్రామాలైన తిమ్మాపురం, ఎంసిపల్లి, గరిమేకలపల్లి గ్రామాల సమీపంలో జోరుగా పేకాట జరుగుతున్నట్లు గ్రామస్తుల ద్వారా తెలిసింది. కర్ణాటక సరిహద్దులు కావడంతో పేకాట ఆడేందుకు కర్ణాటక వాసులు వస్తున్నట్లు సమాచారం. ప్రతి గ్రామ సమీపంలో కూడా పేకాట స్థావరాలు ఏర్పాటు చేసుకుని వేలల్లో ఆట సాగిస్తున్నట్టు తెలిసింది. ఈ జూదపు ఆటలతో కొందరు కుటుంబాలు నాశనం అవుతుందగా చిన్నచిన్న దొంగతనాలు కూడా జరుగుతున్నట్టు తెలిసింది. ఇప్పటికే దీనిపై పోలీసు ఉన్నతాధికారులకు సమాచంర అందించినా ఎలాంటి ప్రయోజనం లేదని స్థానికులు తెలిపారు. నెల రోజుల క్రితం కూడా ఇక్కడే పోలీసులు దాడులు చేసి పేకాట రాయుళ్లను కూడా అరెస్టు చేశారు. అయినా తిరిగి పేకాట ప్రారంభించినట్టు స్థానికులు అంటున్నారు.

## నీటి సరఫరా ట్యాంకుకు కాయిన్‌బాక్స్

- చెడిపోయినా ఉచితంగా రెండేళ్లుగా ప్రజలకు మంచి నీరు

- స్విచ్ఛాన్ చేస్తే మంచి నీరు వస్తున్నాయి

అగళి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మండల పరిధిలోని పూలపల్లి గ్రామానికి అగళి మదర్‌ప్లాంట్ నుంచి నీటిని సరఫరా చేస్తున్నారు. నీటిని సరఫరా చేసే సిస్టన్‌కు కాయిన్ బాక్స్ చెడిపోయింది. పని చేసే చోట కాయిన్ బాక్సులోకి వేస్తేనే 20 లీటర్ల మంచినీరు ప్రజలకు అందుతోంది. కాని పూలపల్లి గ్రామంలో మాత్రం తాగునీటి సిస్టన్‌కు ఉన్న కాయిన్‌బాక్స్ చెడిపోవడంతో ప్రజలకు మరో రకంగా ఉపయోగమైంది. మదర్‌ప్లాంట్ నుంచి 18 గ్రామాలకు నీటిని ట్రాక్టర్ ద్వారా సిస్టన్‌కు తోలుతున్నారు. ఆ సిస్టన్‌ల (నీటి ట్యాంకుల) నుంచి ఐదురూపాయల కాయిన్ వేస్తేనే బిందె నీరు వస్తోంది. కాని పూలపల్లి గ్రామస్తులు అదృష్ట వంతులు. కాయిన్ బాక్స్ చెడిపోయినా స్విచ్ఛాన్ చేస్తేనే బిందె నీరు వస్తోంది.కాయిన్ వేయకున్నా గత రెండేళ్లుగా పూల పల్లిగ్రామ ప్రజలకు తాగునీరు అందుతున్నందుకు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## మాజీ మంత్రి రాంబాబును కలిసిన నీరుగంటి నారాయణరెడ్డి



మాజీ మంత్రి రాంబాబుని కలిసిన నీరుగంటి నారాయణరెడ్డి

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

రాష్ట్ర మాజీమంత్రి అబ్బంటీ రాంబాబును శ్రీ సత్యసాయి వైస్సార్సీపీ జిల్లా కార్యదర్శి నీరు గంటి నారాయణరెడ్డి బుధవారం రాంబాబు నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పరామర్శిం చారు. ఈ సందర్భంగా నీరుగంటి నారాయణరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాజీ మంత్రి రాంబాబు ఇంటిపై దాడి చేయడంతో పాటు మా ఆయన పైన అక్రమ కేసులు నమోదు చేసి జైలుకు పంపడంతో ఆయన కోర్టును ఆశ్రయించడంతో ఆయన పైన నమోదు చేసిన అక్రమ కేసులు అన్నిటిపై కోర్టు బెయిల్ ఇవ్వడంతో ఆయన కోర్టు నుంచి విడుదల కావడం జరిగిందని ఈ కూటమి ప్రభుత్వం వైయస్సార్సీపీలో బలమైన నాయకులపై అక్రమ కేసులు పెడుతూ జైలు పంపడం జరుగుతుందని రాష్ట్రంలో ఎల్లకాలం ఈ కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉండదని రాబోయే ఎన్నికలలో మళ్లీ వైఎస్ఆర్సిపి అధికారంలోకి వస్తుందని ఆ విషయాన్ని కూటమి ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులు తెలుసుకొని ముందుకు సాగాలన్నారు.

## కక్కలపల్లిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



వేరుశనగ పంటను పరిశీలిస్తున్న అధికారులు

అనంతపురం రూరల్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం కాటిగానికాలువ మరియు కక్కలపల్లి గ్రామం పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఏ.వెంకటకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.అయన మాట్లాడుతూ రబీ సీజన్లో సాగు చేసిన వేరుశనగ పంట లో వేరుకుళ్ళు, కాండం కుళ్ళు తెగులు కనిపించినట్లు అయితే కాపర్ ఆక్సి క్లోరైడ్ 1 లేదా కార్బన్డిజం + మాంకోజెబ్ 3 గ్రామ్స్ లేదా సుడోమోనస్ మరియు బెల్లం నీటిలో ఒకరోజు ముందు నానబెట్టి మరుసటి రోజు మొక్కలు,నేల బాగా తడిచేటట్లు పిచికారి చేసుకోవాలి లేదా విత్తనం విత్తు సమయానికి ముందు పశువుల ఎరువు ట్రైకోడెర్మావిరిడిని కలిపి నీడలో గోనె సంచెలు కప్పి రోజు నీళ్ళతో తడుపుతూ ఉన్నట్లయితే తెల్లని శిలీంద్రం పెరిగిన ఎరువును దుక్కిలో నేలకు చల్లినట్లయితే నేల ద్వారా ఆశించే శిలీంద్రము అరికట్ట వచ్చును. అలాగే యూబారైజెషన్ అఫ్ కిసాన్ డ్రోన్ యాప్ కూడా ప్రతి రైతు మీ ఫోన్ నందు ఇన్స్టాల్ చేసుకోవాలన్నారు.ప్రతి రైతు మీకు దగ్గరలో గల రైతు సేవా కేంద్రానికి వెళ్లి ఫార్మర్ రిజిస్ట్రేషన్,చేసుకోవాల్సిందిగాతెలియజేయడం జరిగినది. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం వల్ల ప్రతి రైతుకు 11 అంకెలకల రైతు విశిష్ట సంఖ్య ప్రతి రైతుకు కేటాయించడం జరుగుతుందని ఈ రైతు విశిష్ట సంఖ్యను ఆధారంగా పీఎం కిసాన్ ఎరువులు పురుగుమందులు ఇతర సబ్సిడీలు ఏవైనా విశిష్ట సంఖ్య ఆధారంగా ఇవ్వడం జరుగుతుంది కాబట్టి ప్రతి రైతు విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు.అలాగే ప్రతి రైతు రబీ సీజన్ నందు సాగుచేసిన పంటను క్రాప్ బుకింగ్ చేసుకోవాల్సిందిగా కోరారు. ఇక మీదట ప్రతి రైతు కూడా మీరు తమ పంటను మీరే నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు బ్యాళ్ళ మురళీకృష్ణ,యు.భాగ్యశ్రీ గ్రామవ్యవసాయసహాయకులు చంద్రకళ మరియు ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఓబులప్ప మృతి దేహానికి నివాళులర్పించిన ఎం ఎస్ ఎస్ సాదిక్ వలి, ఎంపీటీసీ మహబూబ్ బి

- అంత్యక్రియలకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేత



ఓబులప్ప అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయతీ చంద్రబాబు నగర లో నివాసముండే పాల్తూరు ఓబులప్ప అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ అధ్యక్షులు ఎం ఎస్ ఎస్ సాదిక్ వలి, ఎంపీటీసీ మహబూబ్ బీ వారి ఇంటి దగ్గరికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించి ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ, స్థానిక వైయస్సార్ సిపి ఎంపీటీసీ మహబూబ్ బీ చేతుల మీదుగా రూ.5 వేలు రూపాయలు నగదు అంత్యక్రియల కోసం మృతి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. ఎంపీటీసీ మహబూబ్ బీ మాట్లాడుతూ ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ వారు కుల మతాలకు అతీతంగా రుద్రంపేట పంచాయతీలోని పేద కుటుంబాలకి సహాయ సంక్షేమ సేవా కార్యక్రమాలు చేయుచున్నారు అలాగే ప్రతి కుటుంబానికి వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో వైయస్సార్సీపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ,ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ అధ్యక్షులు ఎం ఎస్ ఎస్ సాదిక్ వలి పాల్గొన్నారు.

## రాచనపల్లిలో వృద్ధురాలి మెడలో చైన్ దొంగతనం

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం రాచానపల్లి సచివాలయం వెనుక ఉన్న టీడీపీ నాయకులు ఈశ్వర్ రెడ్డి తల్లి సావిత్రమ్మ మెడలోని గోల్డ్ చైన్ ను బుధవారం సాయంకాలం ఇద్దరు దొంగలు బైక్ పైన వచ్చి తెంపుకొని పోయారు. సావిత్రమ్మ మెడలోని గోల్డ్ చైన్ ను తెంపుకొని పోతున్న ఇద్దరు దొంగలలో ఒకడు స్థానిక ప్రజలకు దొరకడంతో మరొక దొంగ బంగారు చైన్ తో పారిపోయాడు. పోలీస్ లు దొరికిన దొంగ ను స్టేషన్ కి తీసుకొని వెళ్లి విచారణ చేపట్టారు.



ఒక దొంగను పట్టుకున్న ప్రజలు

